# వినాయక నిమజ్జనానికి అన్ని రకాల ఏర్పాట్లు:

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే**

**సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

**సామాన్యుడి అస్త్రం సిరిసిల్ల:** సిరిసిల్లలో శనివారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జన స్థలం వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల విషయంలో పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాలు వచ్చే, వెళ్లే దారిలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, స్టేజ్, కూర్చునేందుకు కుర్చీలు వేయించాలని, క్రేన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు.



కళాకారులతో ప్రదర్శన ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఆయా శాఖల అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గించినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గింపు పేదలకు ఒక వరం సామాన్య ప్రజలు జీవితాల్లో వెలుగు నింపే దిశగా కేంద్రం అడుగులు వేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ కొనియాడారు . అదేవిధంగా వ్యవసాయానికి వెన్నుదన్నుగా మోడీ ప్రభుత్వం నూతన జీఎస్టీ సంస్కరణలతో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహంగా ట్రాక్టర్లు కూ 12 శాతం నుండి ఇప్పుడు ఐదు శాతం వరకు తగ్గింపు, బిందు సేద్యం వ్యవస్థ స్ప్రింక్లర్ లు, 12 శాతం నుండి ఐదు శాతం నేల తయారీ సాగు కోత వ్యవసాయ ఉద్యాన యంత్రాలు 12 శాతం నుండి ఐదు శాతం తగ్గింపు తగ్గిన పన్నులు రైతులకు ఖర్చు తక్కువ ఎక్కువ ఉత్పాదకతను పెంపొందిస్తూ అన్నదాతలకు మెరుగైన భవిష్యత్తు ఇది తోడ్పాటు నిస్తుంది 12 శాతం 28% కనుమరుగు తల నూనెలు టీవీలు ఆరోగ్య బీమాపై తగ్గనున్న భారం ఖరీదైన కాలరు పొగాకు ఉత్పత్తులపై 40 శాతం వడ్డన ఈ నెల 22 నుంచి అమలులోకి వస్తుందని కేంద్ర మంత్రివర్యులు నిర్మల సీత రామన్ పేర్కొన్నారు జీఎస్టి కేంద్ర రాష్ట్రాల్లో అమలు చేసినప్పుడు గ గోలు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వాలు ఈరోజు జీఎస్టీ తగ్గిస్తే మాకు నష్టం వాటిల్లుతుందని ఈరోజు తేటతెల్లమైందని ఈ తెలంగాణ ప్రజలకు చాలా మేలు జరుగుతుందని




అర్థమయిపోయింది ఎప్పటికైనా ఆదుకుంటుందని ఈ కార్యక్రమంలో జశ్వంత్ రెడ్డి వెంకట్ రెడ్డి బండారు మహేష్, మర్కటి ఏగొండ, ఉప్పల మధుసూదన్ కొన్నె రాజశేఖర్ రెడ్డి, తోకల లక్ష్మీనరసింహారెడ్డి భాస్కర్ రెడ్డి పాలకొల్లు వెంకట్ రామ్ రెడ్డి, వర్గల్ రాంరెడ్డి, చిలువేరు జనార్ధన్ ఉమా సుమతి మమత, సరిత పవన్ కుమార్, నరసింహ చారి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జనగామ పట్టణంలో బస్ స్టాండ్ చౌరస్తా లో బీజేపీ పట్టణ శాఖ బొమ్మ కంటి అనీల్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలో బస్ స్టాండ్ చౌరస్తా లో బీజేపీ పట్టణ శాఖ బొమ్మ కంటి అనీల్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధులుగా బీజేపీ జిల్లా రథ సారధి సౌడ రమేష్ విచ్చేసి పాలాభిషేకం చేసి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ మధ్య తరగతి పేద ప్రజలకు ఆర్థిక భారం పడకుండా జిఎస్టి ని 18%నుండి 8% కి తగ్గించి పేదలగు అండగా ఉన్నందుకు పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ సీనియర్ నాయకులు పజ్జూరి లక్ష్మి నర్సయ్య, అంకుగారి శశిధర్ రెడ్డి బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శిలు తోకల ఉమారాణి, ఐలూరి అంజిరెడ్డి, భాగాల నవీన్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ్ ఎల్లయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి చౌదరి పల్లి సతీష్, పెద్దోజు జగదీష్, కేశపురం రవి రాజు, తోకల హరీష్, బింగి రమేష్ దూసరి శివకృష్ణ గోధుమల అశోక్ రాఘతర్ సింగ్. మొదలగు వారు పాల్గొన్నారు



## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జనగామ ఏరియా హాస్పిటల్ లో మహా రక్తదాన శిబిరం

**సామాన్యుడి అస్త్రం జనగామ :** ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా టీఎస్ మేసా మరియు హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు మిలాద్-ఉన్ నబి మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జనగామ ఏరియా హాస్పిటల్ లో మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జనగామ డిసిపి రాజా మహేంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఇట్టి శిబిరాన్ని ప్రారంభించారు వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త గారి పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని రక్తదానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలు కాపాడిన వాళ్ళం అవుతామని రక్తదానం శిబిరం నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు అలాగే జనగామ ప్రాంత ప్రజలకు మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఈరోజు రక్తదాన శిబిరంలో కుల మతాలకు అతీతంగా పాల్గొని రక్తదానం చేయడం ఆదర్శప్రాయమని ఇది ఒక గంగా జమున తహజీబ్ అని ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి సంవత్సరం



లాగే ఈ సంవత్సరం కూడా రక్తదాన శిబిరం నిర్వహించామని రాబోయే రోజుల్లో కూడా ఇలాగే కొనసాగిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఎస్ మేసా జిల్లా అధ్యక్షులు అంకుషావలి., హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా. తహసీన్ ఇస్మాయిల్ . అజారుద్దీన్. మల్లిగారి రాజు. గౌస్ భాయ్. జాంగిర్. హర్షత్ రహమాన్. ఖదీర్ భాయ్ టీచర్, అలీమ్. జాంగిర్. అలిమ్. సయ్యద్ రిజ్వాన్. సాజిద్ భాయ్ .ఆసిఫ్. భాయ్. తదితరులు పాల్గొన్నారు

## మీలాద్ ఉన్ నబి సందర్బంగా నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలలో పాలుగోన్నా జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈ రోజు మీలాద్ ఉన్ నబి (మహమ్మద్ ప్రవక్త జన్మదిన) పండగ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని వివిధ ముస్లిం సంఘాలు యువజన నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ఇందుకు జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిధి గా పాలుగోన్నారు, మైనారిటీ నాయకులు అజర్ అధ్యక్షతన జనగామ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టగా, జనగామ మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ప్రజలకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు, అలాగే స్థానిక గిర్నీగడ్డ లోని ఏక్ మీనార్ మక్కా మస్జీద్ లో మోమిన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మస్జీద్ ముతవల్లి న్యాయవాది జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు, ప్రభుత్వ ఆసుపత్రి లో తెలంగాణ స్టేట్ మైనారిటి ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ మరియు హుమ్ సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యములో రక్త దాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమం లో మైనారిటీ నాయకులు ఇక్బాల్, అర్షద్ ఉర్ రెహమాన్, తహసీన్, మసి ఉర్ రెహమాన్, నూరుద్దీన్, మొయిజ్, మన్నాన్ రజి, మతిన్, సలీం, అస్లమ్, అబ్దుల్, హమీద్, మాజీద్, బాసీత్, గౌసి, రహీం, తదితరులు పాలుగోన్నారు

## చౌడారంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.



**సామాన్యుడి అస్త్రం జనగామ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడారంలో శ్రీ దూడల సిద్దయ్య మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మెట్టుపల్లి ఉప్పలయ్య ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా చాలువాతో సన్మానించడం జరిగింది, ఈ సందర్భంలో శ్రీ దూడల సిద్ధయ్య మాట్లాడుతూ సమాజానికి దిశా నిర్దేశం చేయవలసిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం దొరికిన ఒక అదృష్టం లాంటిదని తెలియజేశాడు అలాగే విద్యార్థిని విద్యార్థులు గురువులు చెప్పిన విధంగా నడుచుకొని మంచి భావి భారత పౌరులుగా తయారు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉప్పలయ్య ఉపాధ్యాయ బృందము ప్రభాకర్, సత్యనారాయణ, శ్రీధర్, మంజుల, వేణుగోపాల్, మనోజ్ కుమార్, బాల మల్లయ్య, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## కమ్మరి సంఘం నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక



**సామాన్యుడు అస్త్రం వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం శాలివాహన (కుమ్మరి) సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా కమిటీ సభ్యులు గంగదారి దయాకర్ సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా శుక్రవారం రోజు ఎన్నికునారు. శాలివాహన (కుమ్మరి) సంఘం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం కార్యదర్శి సర్వ వెంకటయ్య సమక్షంలో గోకారం గ్రామ శాలివాహన (కుమ్మరి) గౌరవ అధ్యక్షులుగా రాధారపు రమేష్ అధ్యక్షునిగా రాదారపు శంకరయ్య ఉపాధ్యక్షులుగా శనిగారం పాపయ్య కార్యదర్శిలు గా శనిగారం యాదయ్య సహాయ కార్యదర్శిగా శనిగారం యాదగిరి కోశాధికారిగా రాదారపు వెంకటేశం కార్యవర్గ సభ్యులుగా శనిగారం రమేష్ రాధారపు సత్తయ్య శనిగారం వెంకటయ్య ప్రచార కార్యదర్శిగా శనిగారం పాండు మీడియా ప్రతినిధి గా రాదారపు మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ శాలివాహన సంఘం ఎన్నికలను కుల పెద్దలు పెద్ద మనుషుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగినది.

## ఇల్లంతకుంట మిషన్ భగీరథ ప్లాంట్ దయనీయ స్థితి

**తాగునీటి సమస్యలతో ప్రజల ఆందోళన**

**సామాన్యుడి అస్త్రం, ఇల్లందు :** ఇల్లంతకుంట మండలం ఎర్రగుట్టలోని మిషన్ భగీరథ ప్లాంట్ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. రూ.3 లక్షల కరెంట్ బకాయిల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్లాంట్ పూర్తిగా చీకట్లో మగ్గిపోతోంది. ఇక ప్లాంట్‌లోని ట్రాన్స్ఫార్మర్



దెబ్బతినడంతో పరిస్థితి మరింత విషమించింది. చుట్టుపక్కల పెరిగిన చెట్లు కూడా ప్లాంట్ పనితీరుకు ఆటంకంగా మారాయి. ప్లాంట్‌లో పనిచేస్తున్న సిబ్బందికి కనీస సౌకర్యాలు లేకపోవడం, ప్లాంట్‌కు వెళ్లే రోడ్డు సౌకర్యం లేకపోవడం పెద్ద సమస్యగా నిలుస్తున్నాయి. ఈ పరిస్థితుల వలన ఇల్లంతకుంట గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే కరెంట్ బకాయిలు క్లియర్ చేసి, ట్రాన్స్ఫార్మర్ పునరుద్ధరణ చేపట్టి, ఉద్యోగులకు తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్లాంట్‌కు రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. “మిషన్ భగీరథ అంటే ప్రజలకు ఆశ, ఆ ఆశను నిలబెట్టుకోవడం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి” అని గ్రామస్థులు కోరుతున్నారు

